సన్నకారు మత్స్య పరిశ్రమకు సంబంధించిన నియమావళి గురించి ఇంకా సమాచారం కావాలంటే ఏం చెయ్యాలి?

ఈ సమాచారం ప్రపంచ ఆహారసంస్థ వెబ్‌సైట్‌లో ఇక్కడ లభిస్తుంది.

ఈ క్రింది ఎఫ్.ఎ.ఓ వెబ్‌సైట్‌లో సమాచారము లభించగలదు.
హెచ్.టి.టి.పి : //డబ్లియుడబ్లియుడబ్లియు.ఎఫ్ఎఓ.ఒఆర్‌జి/ఫిషరీ/యస్‌యస్ఎఫ్/గైడ్‌లైన్సు/ఇఎన్.

ఈ క్రింది పౌర సంఘవ్యవస్థ వెబ్‌సైటులో కూడ దీనిని పొందగలరు.
హెచ్‌టిటిపి : // సైట్సు. గూగుల్. కాం/సైట్/స్మాల్ స్కేలు ఫిషరీసు/
హెచ్‌టిటిపి : //ఐజియస్‌యస్‌యఫ్.ఐసియస్ఎఫ్.నెట్/




# ఆహార భద్రత,

# పేదరిక నిర్మూలన

# ధ్యేయంగా


# సుస్థిరమైన

# సన్నకారు మత్స్యపరిశ్రమ

# అభివృద్ధికి స్వచ్ఛంద

# మార్గ దర్శక సూత్రాల

# ముసాయిదా




## సన్నకారు మత్స్య పరిశ్రమ మార్గదర్శకాలంటే ఏమిటి?

ప్రపంచ ఆహారం సంస్థ ఎఫ్.ఏ.ఓ 1995 సం॥లో రూపొందించిన బాధ్యతాయుత మత్స్యపరిశ్రమ నియమావళికి అనుబంధంగా ఆహారభద్రత, పేదరిక నిర్మూలన ధ్యేయంగా సుస్థిర సన్నకారు మత్స్యపరిశ్రమ అభివృద్ధికి స్వచ్ఛంద మార్గదర్శక సూత్రాలను తయారు చేయడానికి కృషి చేస్తోంది.

ఈ సన్నకారు మత్స్యపరిశ్రమ నిమావళిని తయారుచేసే ప్రక్రియకు 2008 లో థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగిన అంతర్జాతీయ సన్నకారు మత్స్యపరిశ్రమ సమావేశంలో చేయబడ్డ తీర్మానాలు నాంది పలికాయి. ఈ తీర్మానాలను ఫిబ్రవరి 2011 లో జరిగిన 29వ ప్రపంచ ఆహార సంస్థ మత్స్యపరిశ్రమ కమిటీ (కోఫీ) అంగీకరించడంతో అవి కార్యరూపం దాల్చాయి. ఈ సందర్భాలలో, ఈ కమిటీ సభ్యులు సన్నకారు మత్స్యపరిశ్రమకు.... ప్రాముఖ్యం లభించడంలేదని, మత్స్యకారులకు వారి సమూహాలకు సరైన సహాయసహకారాలు అందడం లేదని అభిప్రాయ పడ్డారు.

ఈ కమిటీ సభ్యుల ఆమోదం పొందిన పిమ్మట, ఈ నియమావళి సన్నకారు మత్స్యపరిశ్రమ యొక్క ప్రాముఖ్యాన్ని మరింత అర్థమయ్యేటట్లుగానూ, గుర్తింప బడేదిగానూ చేయడం ద్వారానూ, అలాగే మానవహక్కుల ఆధారిత అభివృద్ధికి ప్రోత్సహించడం ద్వారానూ, ఈ పరిశ్రమను మరింత ప్రాముఖ్యత సంపాదించడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగానూ, దేశవ్యాప్తంగానూ, ఆకలి పేదరికం నిర్మూలనకు జరుగుతున్న ప్రయత్నాలను మరింత బలోపేతం చేస్తుంది.



## ఈనియమావళి ఏవిధంగా తయారు చేయబడుతోంది? ఇందులో పౌరసంఘాల భాగస్వామ్యం ఉన్నదా?

ఈ నియమావళి పై ప్రస్తుతం ఎఫ్.ఏ.ఓ తో సభ్యదేశాలు చర్చించుకుంటున్నాయి. పౌరసంఘాలు (ప్రభుత్వేతర సంస్థలు, మత్స్యకార సంఘాలు) ప్రాంతీయ సంస్థలు, ఇతర ప్రతినిధులు ఈ చర్చల్లో పాల్గొంటున్నాయి. ఇందులో భాగంగా మొదటి సాంకేతిక సమావేశం మే 2013 లో జరిగితే, రెండవది ఫిబ్రవరి 2014 లో జరగనుంది.

ఈ సాంకేతిక సమావేశాలకు పూర్వమే ఎఫ్.ఏ.ఓ బాటుగా ప్రభుత్వాలు, ఇతర సంస్థలు అనేక చర్చలు నిర్వహించి సన్నకారు మత్స్యపరిశ్రమ నియమావళి ముసాయిదాను తదుపరి చర్చల కొరకు తయారు చేయడం జరిగింది. పౌరసంస్థలు 2008 బ్యాంకాక్ సమావేశం నుండి ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాలు పంచుకొంటున్నాయి. ఇందులో సగభాగం గా వారు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలో ఇరవై జాతీయ స్థాయి సమావేశాలను, ఆఫ్రికాలో రెండు ప్రాంతీయ స్థాయిసమావేశాలను నిర్వహించడమే గాక యూరోపియన్ యూనిట్‌లోనూ, కెనడాలోనూ అనేకవందలమంది సన్నకారు మత్స్యకారులు, మహిళలు, పురుషుల తో అనేకచర్చాగోష్టి కార్యక్రమాలను నిర్వహించారు. వీరందరి ఆశలూ, ఆశయాలు ఈ ముసాయిదా తీర్మానంలో సముచితమైన రీతిలో చొప్పించబడ్డాయి.

ఈ పౌర సంస్థల కార్యక్రమాలన్నీ వరల్డ్ ఫోరం ఆఫ్ షిప్ హార్వెస్టర్స్ అండ్ ఫిష్ వర్కర్స్ (డబ్లియు, ఎఫ్.ఎఫ్), ది వరల్డ్ ఫోరం ఆఫ్ ఫిషర్ పీపుల్స్ (డబ్లియు, ఎఫ్.ఎఫ్.పి), ది ఇంటర్నేషనల్ కలెక్టివ్ ఇన్ సపోర్టు ఆఫ్ ఫిష్ వర్కర్స్ (ఐ.సి.యస్.ఎఫ్), ది ఇంటర్నేషనల్ ప్లానింగు కమిటీ ఫర్ ఫుడ్ సోవెరినిటీ (ఐ.పి.సీ) సంస్థల సారధ్యంలో సమన్వయించబడ్డాయి.

## సన్నకారు మత్స్యపరిశ్రమ నియమావళిపై పౌరసంస్థలకు ఆసక్తి ఎందుకు?

ఈ నియమావళిని ఆమోదించడం ద్వారా సన్నకారు మత్స్యపరిశ్రమకు ప్రభుత్వం విధాన నిర్ణయాలలో సముచితస్థానం లభించడం వల్ల ఈ పరిశ్రమ ఎదుర్కొంటున్న వివక్షత సమర్థంగా ఎదుర్కో వచ్చని పౌర సంఘాలు విశ్వసిస్తున్నాయి. ఈ సంఘాలు చాలాకాలంగా సన్నకారు మత్స్యపరిశ్రమకు ఇటువంటి నియమావళి పెంపొందించడం ద్వారా సన్నకారు మత్స్యకారుల హక్కులను, వారి న్యాయయుతమైన కోరికలను సంరక్షించడానికి వీలవుతుందని వాదిస్తున్నాయి. ఈ సంస్థలు సన్నకారు మత్స్యకారుల ఆహారభద్రతనూ, పేదరిక నిర్మూలననూ చేస్తూ ఇతోధికమైన సేవలను ఎత్తి చూపుతూనే వారు ఎదుర్కొంటున్న విచక్షణనూ, పారిశ్రామిక వేట పద్ధతులనుంచి వచ్చేపోటీని, వారి స్థలాల మరియు వేటహక్కుల ఆక్రమణలను, ఇతర రంగాలనుండి సముద్ర ప్రాంతంకే వచ్చే ఘర్షణలనూ, వారి పేదరికాన్ని, వారి కనీస సదుపాయాలు లేని జీవితాలను గర్హిస్తున్నాయి.

## ఈ సన్నకారు మత్స్యపరిశ్రమ నియమావళి చట్టబద్ధత పొంది ఎప్పటికి ఆచరణలోనికి రాగలదు?

అనేక చర్చల ద్వారా తయారైన ఈ నియమావళి జూన్ 2014లో జరిగే 31వ ప్రపంచ ఆహార సంస్థ మత్స్యపరిశ్రమ కమిటీ (కోఫీ) లో అంగీకారానికై ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ సమావేశంలో అంగీకరించబడినట్లైతే వీటి ఆచరణకు సభ్యదేశాలు, పౌరదేశాలు, పౌరసంఘాలు, ఇతర భాగస్వాములు బాధ్యత తీసుకోవలసి ఉంటుంది.

## ఈ నియమావళి స్వచ్ఛందమైన దైనట్లైతే, ఇవి సన్నకారు మత్స్యపరిశ్రమను ఏవిధంగా ఉపయోగబడుతుంది?

ఈ నియమావళి, ఒకసారి అంగీకరించబడ్డాక, సరైనపద్దతుల్లో అమలు చేయబడితేనే చిన్నకారు మత్స్యకారులకు, మత్స్యపారిశ్రమికాలకు సరైన ఉపయోగం కనిపిస్తుంది. ఇలా అమలుచేయడానికిప్రభుత్వాలు, దాతలు, చిన్నకారు మత్స్యకారులు, మత్స్యపారిశ్రామికులు, ఇతర సంబంధిత సంస్థలు బాధ్యత వహించవలసి ఉంటుంది. చిన్నకారు మత్స్యకారులు, మత్స్యపారిశ్రామికులూ, తమ ప్రభుత్వాలతో కలిసి పనిచేయడం ద్వారా విధి విధానాలు, చట్టాలూ, ఇతర కార్యక్రమాలు ఈ నియమావళికి అనుగుణంగా ఉండేట్లు జాగ్రత్త తీసుకోవాలి. ఈ పని సంక్రమంగా జరగడానికి అనేక ప్రభుత్వ సంస్థలు, ఇతర భాగస్వాములూ, వారితో బాటు మత్స్యపరిశ్రమకు అనుబంధమున్న ఇతర సంస్థలు కలిసి మెలిసి సమైక్యంగా పనిచేయాల్సి ఉంటుంది.

అంతిమంగా అందరిస్వరాలూ ఒక్కటై వినబడాలి.

